



కుమరం భీం ప్రాజెక్టు మూడు గేట్లు ఎత్తడంతో కిందికి ప్రవహిస్తున్న నీరు



కౌటాలలో నీట మునిగిన తుమ్మిడిహెట్టి లిఫ్టు ఇరిగేషన్



కాగజ్‌నగర్ జగన్నాథ్‌పూర్ వంతెన అప్రోచ్ రోడ్‌పై కాలినడక వస్తున్న గ్రామస్థులు

తగ్గని వర్షం



చింతలమానేపల్లిలో మత్తడి పారుతున్న బాబాసాగర్ ప్రాజెక్టు

- ప్రాణహిత ఉగ్రరూపం
- జలదిగ్బందంలో తలాయి, తిక్కపల్లి, బీమారం గ్రామాలు
- బ్యాక్‌వాటర్‌తో వందలాది ఎకరాల్లో నీట మునిగిన పత్తి పంట
- తుమ్మిడిహెట్టి వద్ద నీటమునిగిన పుష్కరఘాట్, లిఫ్టుఇరిగేషన్
- తెగిపోయిన కల్వర్టులు, రోడ్లు
- పలు గ్రామాలకు రాక పోకలు బంద్

ఆసిఫాబాద్ రూరల్, జూలై 21: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. మండలలోని గుండి, అప్పపల్లి వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో పలు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారు. కుమరం భీం వట్టివాగు ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. కుమరం భీం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టడం 243మీటర్లు కాగా ప్రస్తుతం 237.900 మీటర్లకు చేరుకుంది. ప్రాజెక్టులోకి 3258క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండడంతో మూడు గేట్లు ఎత్తి 3258వరద నీటిని కిందికి వదులుతున్నారు. అలాగే వట్టివాగు ప్రాజెక్టు నీటిమట్టం 239.5 మీటర్లు కాగా ప్రస్తుతం 234.250మీటర్లకు చేరుకుంది. ప్రాజెక్టులోకి 1210క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది.

జిల్లా వ్యాప్తంగా 63.3మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు..

ఆసిఫాబాద్: జిల్లాలో ఆదివారం 63.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. అత్యధికంగా లింగాపూర్‌లో 108.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా అత్యల్పంగా కాగజ్‌నగర్ మండలంలో 26.6మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. మిగితా మండలాలైన జైనూర్‌లో 85.4మిల్లీమీటర్లు, ఆసిఫాబాద్‌లో 81, సిర్పూర్(యు)లో 75.2, చింతలమానేపల్లిలో 74.8, వాంకిడిలో 72.2, పెంచికలపేటలో 62.6, కౌటాలలో 61.2, కెరమెరిలో 59.8, బెజ్జూరులో 56.4, తిర్యానిలో 55, దహెగాంలో 54.4, రెబ్బెనలో 42.4, సిర్పూర్(టి)లో 34.2మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదయింది.

కుమరం భీం ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో పెద్దవాగు పరివాహక ప్రాంతాల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని అధికా రులు హెచ్చరికలు జారీ చేశారు. కురుస్తున్న వర్షాలకు గుండి, అప్ప పల్లి, గుడెఘాట్ తదితర గ్రామాల వాగులు ఉధృతంగా ప్రవహిస్తుం డడంతో ఆయావాగుల వద్ద పోలీసులు పహారా కాస్తున్నారు. కుమరం భీం ప్రాజెక్టు మూడు గేట్లు ఎత్తడంతో ఆసిఫాబాద్, వాంకిడి మండ లాలకు చెందిన ప్రజలు ప్రాజెక్టు హోయలను తిలకించడానికి వందలాదిగా తరలివస్తున్నారు.

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ పట్టణం, మండలంలో ఆదివారం ఉదయం నుంచి ఎడతెరిపి లేని వర్షం కురిసింది. కాగజ్‌నగర్ మండలం అందవెల్లి జగన్నాథ్‌పూర్ వంతెన అప్రోచ్‌రోడ్ తెగిపోయింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఇరువైపులా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి. దీంతో 50గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పెద్ద వాగు నీటిమట్టం పెరిగింది. కాగజ్‌నగర్-అందవెల్లి రోడ్డు పలుచోట్ల గుంతలమయంగా మారింది. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టా లని ఆయాగ్రామాల ప్రజలు కోరుతున్నారు. పెద్దవాగులో నీటిమట్టం పెరగ టంతో జాలర్లు చేపలు పట్టరాదని ఆదేశాలు జారీచేశారు. తహసీల్దార్ కిర ణ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ అంజయ్య ఎప్పటికప్పుడు పరిస్థితిపై సిబ్బందితో వాకబు చేస్తున్నారు.

చింతలమానేపల్లి: మండలంలో దిందా, నాయకపుగూడ, గూడెం (శివపల్లి) గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వాగులు ఉప్పొంగి ప్రవహిసున్నాయి. అలాగే బాబాసాగర్ అర్కగూడ ప్రాజెక్టుకు భారీగా వరదనీరు చేరడంతో మత్తడి దూకుతోంది. ఇలాగే మరో రెండురోజులు వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న పంటలు దెబ్బతినే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బెజ్జూరు: మండలంలో కురుస్తున్న భారీవర్షాలకు తోడు మహారాష్ట్ర ఎగువప్రాంతంలో కురుస్తున్న భారీవర్షాలకు మండల సరిహద్దుల్లో ప్రవహి స్తున్న ప్రాణహిత నది ఒక్కసారిగా ఉగ్రరూపం దాల్చింది. దీంతో మండ లంలోని తలాయి, తిక్కపల్లి, బీమారం గ్రామాలు జలదిగ్బందంలో చిక్కు కొని రాక పోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రాణహిత బ్యాక్ వాటర్ కారణంగా వందలాది ఎకరాల్లో పత్తిపంట నీట మునిగింది. తలాయి-పాపన్నపేట, తలాయి-సోమిని గ్రామాల మధ్య రోడ్లు, వంతెనలు నీట మునిగాయి. దీంతో ఆయాగ్రామాలకు బాహ్యప్రపంచంతో సంబం ధాలు తెగిపోయాయి. ప్రతియేటా వర్షాకాలంలో ప్రాణ హిత బ్యాక్ వాటర్ కారణంగా వందలాది ఎకరాల్లో పత్తి పంట నీటమునిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

కౌటాల: భారీ వర్షాలకు ప్రాణహిత ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతం లోని మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు తోడు వార్దా, పెన్‌గంగా నదులు పొంగిపోర్లుతూ తుమ్మిడి హెట్టి సంగమం వద్ద ప్రాణహిత పరవళ్లు తొక్కుతోంది. తుమ్మిడిహెట్టి వద్ద పుష్కర ఘాట్‌తో పాటు లిఫ్టుఇరిగేషన్ మునిగిపోగా పల్లె ప్రకృతివనం



పెంచికలపేటలో నీట మునిగిన పంటలు

వరకు ప్రవాహం చేరుకుంది. కాగా నది పరివాహక ప్రాంతాలైన వీరవెల్లి, సాండ్‌గాం, పార్డి, తాట్‌పల్లి, వీర్దండి, గుండాయిపేట, తుమ్మిడిహెట్టి గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని, జాలర్లు వేటకు వెళ్లవద్దని పోలీసు సిబ్బంది హెచ్చరిస్తున్నారు.

పెంచికలపేట: మండలంలో పెద్దవాగు ఉచ్చమల్లివాగు, బొక్కివాగు మత్తడి ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పలు గ్రామాల్లో పంట చేనులు నీట మునిగాయి.

ఉధృతంగా ప్రవహస్తున్న పెన్‌గంగా

సిర్పూర్(టి): మండలంలో వెంకట్రావు పేట గ్రామసమీపంలో ఉన్న వంతెనను ఆనుకుని పెన్‌గంగ ప్రవహిస్తోంది. మహారాష్ట్రకు వెళ్లే హుడ్కిలి, మాకిడి, జక్కాపూర్ కల్వర్టు వరదనీటి కొట్టుకుపోవడంతో మహారాష్ట్రకు రాకపోకలు స్తంభిం చాయి. అలాగే మండలంలోని వెంపల్లి పంచాయతీ పరిధిలోని కోలాంగూడకు కల్వర్టు, రోడ్డు కొట్టుకు పోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్యనారాయణ, ఎస్సై దీకొండ రమేష్, కార్యదర్శులు ఎప్పటికప్పుడు గ్రామ పంచాయ తీల్లో పరిస్థితులను పర్యవేక్షించారు.

దహెగాం: దహెగాం మండలలో వాగులు, ఒర్రెలు, ప్రాజెక్టులు, చెరువులు పొంగిపొర్లు తున్నాయి. ప్రాణహిత బ్యాక్ వాటర్‌తో మండలంలోని మొట్లగూడ, రాంపూర్‌గ్రామాల్లో పత్తి పంట నీట మునిగింది.



బెజ్జూరులో నీట మునిగిన తలాయి- సోమని మధ్య వంతెన



బెజ్జూరులో ప్రాణహిత బ్యాక్‌వాటర్‌లో నీట మునిగిన పత్తి పంట



సిర్పూర్(టి)లో వంతెనను అనుకుని ప్రవహిస్తున్న పెన్‌గంగా నది



ప్రశాంతంగా ముగిసిన పరీక్షలు

- 272 పోస్టులకు 12045 మంది హాజరు
- పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సీఎండీ

శ్రీరాంపూర్/మందమర్రిటౌన్, జూలై 21:సింగరేణిలో 272పోస్టుల భర్తీకి రెండు రోజులుగా నిర్వహిస్తున్నపరీక్షలు ఆదివారం ప్రశాంతంగా ముగిశా యి. సింగరేణిలో తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత పరీక్షలు (సీబీటీ) జరుగగా సీఎండీ ఎన్‌బలరాం ఆదివారం పరీక్ష కేంద్రాలను తనిఖీచేశారు. శనివారం మొత్తం 11724మందిఅభ్యర్థులకుగాను 7073 మంది(60.53 శాతం), ఆదివారం మొత్తం6931మంది అభ్యర్థులకుగాను 4972(71.73 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారు. మొత్తంమీద 18665మందికి హాల్‌టికెట్లు జారీచేయగా, 12045మంది పరీక్షలు రాశారు. ఆదివారం ఉదయం సీఎండీ బలరాం, డైరెక్టర్(పర్సనల్, ఆపరేషన్స్) ఎన్‌వీకే శ్రీని వాస్ కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణలో పాటిస్తున్న జాగ్రత్త లను సమీక్షించారు. ప్రాథమిక సమాధాన పత్రాన్ని(కీ) త్వరలో విడుదల చేస్తామని తెలిపారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షలు పూర్తి పారదర్శకంగా జరిగాయని, బయోమెట్రిక్, ఐరిష్ పరికరాల ద్వారా అభ్యర్థుల వివరాల నమోదు, తనిఖీ చేపట్టినట్లు చెప్పారు. సీసీకెమెరాల నిఘా మధ్యన పూర్తి చేసినట్లు వివరించారు. పరీక్షల నిర్వహణలో ఎవరి ప్రమేయం ఉండదని, ఎటువంటి రికమెండేషన్లకు తావులేదని పేర్కొన్నారు. సింగరేణిలో ఉద్యో గాలు ఇప్పిస్తామని ఎవరైనా చెప్తే నమ్మవద్దని, వారి సమాచారాన్ని సింగ రేణి విజిలెన్స్ విభాగం, పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని సీఎండీ సూచించారు.

కాంగ్రెస్ పార్టీది సింగరేణిని దోపిడీ చేసే ప్రయత్నం

శ్రీరాంపూర్, జూలై 21: కాంగ్రెస్ పార్టీది సింగరేణి సంస్థను దోపిడీ చేసే ప్రయత్నమని ఏఐటీయూసీ ఉపప్రధానకార్యదర్శులు కందికట్ల వీరభద్ర య్య, ముష్కెసమ్మయ్య, బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా పేర్కొన్నారు. యూనియన్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణిని దివాలా దీయించారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే బాటలో పయణిస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' పేరుతో సింగరేణి డబ్బును సివిల్స్ అభ్యర్థులకు ధారాదత్తం చేస్తోందని ఆరోపించారు. సంస్థకు సుమారు 25వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందని, వాటిని ఇవ్వాల్సిందిపోయి తిరిగి సింగరేణి నుంచి ఒక్కోసివిల్స్ అభ్యర్థికి లక్షరూపాయలు ఇప్పించడం సరికాదన్నారు. ఇలాం టి వృథాఖర్చులను అరికట్టి సంస్థకు రావాల్సిన బకాయిలను వెంటనే ఇప్పించాలని, కార్మికులకు లాభాల వాటా వెంటనే అందించాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, నాయకులు సంపత్, ప్రసాద్‌రెడ్డి, అఫ్రోజ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహంకాళి బోనాల జాతర



బోనాలతో నృత్యాలు చేస్తున్న శివసత్తులు



పట్టు వస్త్రాలతో వస్తున్న ఎమ్మెల్యే హరీష్ బాబు



మొక్కులు తీర్చుకుంటున్న రావి శ్రీనివాస్

కాగజ్‌నగర్, జూలై 21: కాగజ్‌నగర్‌లో ఆదివారం మహంకాళి బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎఫ్‌కాలనీ లోని మహంకాళి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలకరించారు. ఎమ్మెల్యే పాల్వా యి హరీష్‌బాబు దంపతులు పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం పూజలను నిర్వ హించారు. అలాగే జాతరకమిటీ కన్వీనర్ తుమ్మ రమేష్ అమ్మవారికి తొలిబోనం సమ ర్పించి వస్త్రాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రంమహిళలు బోనా లను ఎత్తుకొని శోభాయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా శివసత్తుల పూనకాలు, డప్పు చప్పుల మధ్య శాభాయాత్ర వైభవంగా జరి గింది. అనంతరం అమ్మవారికి బోనాలు సమ ర్పించి భక్తులుమొక్కులు తీర్చుకున్నారు. నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జీ రావి శ్రీనివాస్, టీడీపీ ఉమ్మడిజిల్లా పార్లమెంటు కన్వీనర్ గుళ్లపల్లిఆనంద్, కుటుంబసభ్యు లతోపాటు నాయకులు, స్వచ్ఛందసంస్థల సభ్యులు సందర్శించి మొక్కులు చెల్లించుకు న్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐశంకరయ్య ఆధ్వర్యం లో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

చెరువులకు జలకళ

- భారీ వర్షాలకు నిండిన చెరువులు
- ఊపందుకున్న వ్యవసాయ పనులు

బెజ్జూరు, జూలై 21: మండలంలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కు చెరువులు జలకళ సంతరించుకుంది. ఏకదాటిగా కురుస్తున్న వర్షాలకు మండ లంలోని చెరువులు పూర్తిస్థాయిలో నిం డాయి. మండలంలో 21చెరువులు ఉండ గా దాదాపు అన్నిచెరువులు పూర్తిగానిం డాయి. ఈఏడాది వర్షాకాలం ప్రారంభం లో వర్షాలులేక చెరువులు బోసిపో యాయి. కురుస్తున్నవర్షాలకు చెరువులు నిండి కళకళలాడుతున్నాయి. ఇప్పటికే రైతులు పత్తిపంటసాగు చేయగా వరి నాట్ల పనులు జోరందుకున్నాయి. మండ లవ్యాప్తంగా జోరుగా వర్షాలు కురుస్తుం డడంతో రైతుల్లో హర్షం వ్యక్తమవు తోంది. ఆదివారం బెజ్జూరులో వార సంతకావడంతో వానకు ఎవరూ రాక సంత వెలవెలబోయింది. సంతలో కనీస సదుపాయాలు లేకబురదలోనే విక్రయాలు జరపాల్సి వస్తోందని వ్యాపా రులు పేర్కొంటున్నారు.



బెజ్జూరులో నిండిన నాగుల చెరువు

నిజం.. ఇది వారసంతే..!



బురదమయంగా కెరమెరి వారసంత

కెరమెరి, జూలై 21: మండలకేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న వారసంత మూడు రోజు లుగా కురుస్తున్న వర్షాలకు బురదమయంగా మారింది. వారసంతకు వచ్చిన వ్యాపారులు, విని యోగదారులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. వార సంతకు వెళ్లే దారి నడవడానకి వీలు లేకుండా వర్షపునీటితో బురదమయంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి మొరం వేయించాలని కోరు తున్నారు.

అత్యవసర సమయంలో డయల్ 100ను సంప్రదించండి

- ఎస్పీ డీవీ శ్రీనివాసరావు



మాట్లాడుతున్న ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

ఆసిఫాబాద్, జూలై 21: జిల్లా వ్యాప్తంగా భారీవర్షాలు కురుస్తున్నం దున జిల్లాప్రజలు, పోలీసుఅధికా రులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండా లని, ఉప్పొంగుతున్న వాగులు, బ్రిడ్జిలవద్ద పోలీసు బందోబస్తు ఏర్పా టు చేయాలని అధికారులకు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు సూచనలు చేశారు. ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రాణహిత ఉప్పొంగడంతో నది వద్దకు ఎవరురాకుండా బందోబస్తు ఏర్పాటు ఏయాలన్నారు. పోలీసు అధికా రులు హెడ్‌క్వార్టర్‌లోనే ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఎస్‌హెచ్‌వోలకు సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే డయల్100ను సంప్రదించాలన్నారు. శిథిలావస్థకు చేరు కున్న, పాడుబడ్డ ఇళ్లలో ఉండవద్దన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం




సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు రావి శ్రీనివాస్, కార్యకర్తలు

కాగజ్‌నగర్, జూలై 21: కాగజ్‌నగర్ అంబేద్కర్‌చౌరస్తాలో ఆదివారం నియో జకవర్గ ఇన్‌చార్జీ రావిశ్రీనివాస్ సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చినమాట నిలబెట్టుకొని రుణ మాఫీ చేసినట్టు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబు సీఎం సోదరుడిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడన్నారు. వేలాది మందికి ఉపాధికి అవకాశాలు కల్పించేందుకు ఏర్పాటు చేసిన తమ కంపెనీపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపణలు చేయటం సరికాదన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ దేవయ్య, సత్యనారాయణ, కార్యకర్తలు, రైతులున్నారు.

గొల్లవాగు ఒర్రెలో పడి కోడె మృతి

పెంచికలపేట, జూలై 21: మండలంలోని కొండపల్లి గ్రామంలో గొల్లవాగుపై శిథిలావస్థలో ఉన్న లోలెవల్‌వంతెనలో ప్రమాదవశాత్తుపడి కోడె మృతిచెందిం ది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పూజారి హనుమంతుకు చెందిన కోడె మేతకు వెళ్లి శిథిలావస్థలో ఉన్న వంతెనలో ఇరు క్కుపోయింది. గ్రామస్థులు కోడెనుబయటికి తీసినప్పటికీ మృతిచెందింది. కోడె విలువ రూ.30వేలుఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతు న్నాడు.







నిరుపేద కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ చేయూత

దండేపల్లి, జూలై 21: మాదాపూర్ గ్రామానికి చెందిన తరాల శంకరవ్వ అనే నిరుపేద కుటుంబానికి దండేపల్లికి చెందిన అమ్మ ఫౌండేషన్ చేయూతనిచ్చారు. నిమ్మగడ్డ శ్రీనివాస్- విశ్వాని దంపతుల కుమారుడు నివాన్ జన్మదినం సందర్భంగా గుండ నారాయణ, ప్రభాకర్, రమేశ్ అన్నదాముల సహకా రంతో నిరుపేద కుటుంబానికి చెందిన శంకరవ్వకు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను మాజీ జీడీ్ప వైస్ చైర్మపర్సన్ మర్రి ప్రవీణరెడ్డి, రవి అయ్యగారు చేతులమీదిగా అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శు చెన్నవేని బాను ప్రసాద్, అల్లంల కుమారస్వామి, గౌరవ అధ్యక్షులు కట్ట వెంకటేష్, ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు నవీన, ఉపాధ్యక్షులు శోభన్, కోశాధికారి సాయిరాం, సభ్యులు శ్రీమన్నారాయణ, సురేష్, మహేష్, సుజాత, గురువయ్య, సత్త్యయ్య, విజయ్, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

'ప్రిన్సిపాల్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలి'

దండేపల్లి,జూలై 21: దండేపల్లి మండలం లింగాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వర్తించిన అనిలపై సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కల్వల శరత్‌మాదిగ, మండల అధ్యక్షుడు తగారపు సత్యం ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు విచారన చేపట్టి న్యాయం చేయాలని కోరారు.



ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల ఘర్షణ

● విచారణ చేపట్టిన డీటీడీవో రమాదేవి


సంఘటనపై వివరాలను అడిగి తెలుసుకుంటున్న డీటీడీవో రమాదేవి

రెబ్బెన, జూలై 21: రెబ్బెన మండలం గోలేటిలోని ఆశ్రమ పాఠశాలలో ఆదివారం ఇద్దరు విద్యార్థులు ఘర్షణ పడ్డారు. డీటీడీవో రమాదేవి తెలిపిన వివరాలప్రకారం.. పాఠశాలలో చదువుకుంటున్న 8వ తరగతి విద్యార్థి ప్రసాద్, నాలుగవ తరగతి విద్యార్థి స్నేహితుల మధ్య స్వల్ప వివాదం జరిగింది. ఈ విషయాన్ని వారు వారి తండ్రికి తెలపటంతో ఆయన ఆశ్రమపాఠశాలకు వచ్చి విద్యార్థి ప్రసాద్ గొంతు పట్టుకొని కొట్టినట్టు తెలిపారు. ఈ సంఘటనను విద్యార్థులు వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావటంతో స్థానిక పీఆచ్‌సీకి చికిత్స నిమిత్తం తీసుకొచ్చి, మెరుగైన వైద్య కోసం మంచిర్యాలకు తరలించినట్టు తెలిపారు. ఈ ఘటనలో ప్రధానోపాధ్యాయుడి వైఫల్యం ఉందన్నారు. ఆమె వెంట ఏటీడీవో కౌమిత్‌హాస్సేన్ ఉన్నారు.

రోడ్డుపై వరినాట్లు వేస్తూ నిరసన


చింతలమానేపల్లి(బారెగూడ)లో రోడ్డుపై వరినాట్లు వేస్తున్న గ్రామస్థులు

చింతలమానేపల్లి, జూలై 21: మండలంలోని డబ్బా గ్రామపంచాయతీ పరిధిలోని బారెగూడలో సైడ్ డ్రెయినేజీలు లేక పోవడంతో వరద నీటితో రోడ్డు బురదగా మారింది. ఏళ్లుగా ఇదే పరిస్థితి ఉంటోం దని గ్రామస్థులు ఆవేధన వ్యక్తం చేశారు. సమస్యను తీర్చాలని, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆదివారం రోడ్డుపై వరినాట్లు వేస్తూ నిరసన తెలిపారు.

'గోడం మారుతి మృతి తీరనిలోటు'

సిర్పూర్(యు), జూలై 21: మండలంలోని పంగడి గ్రామానికి చెందిన ఆదివాసీనాయకుడు, కాంగ్రెస్‌పార్టీ నాయకుడు గోడం మారుతి శనివారం రాత్రి మృతి చెందారు. ఆదివాసీ సీనియర్ నాయకుడు గోడం మారుతి మృతిపట్ల కుమ్రంభీం మనవడు కుమ్రం సోనేరావు సంతాపం వ్యక్తం చేశారు. అయనమృతి పార్టీకి తీరనిలోటని ఆదిలా బాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఆత్రం సుగణ అన్నా రు. ఆదివారం ఆమె గోడం మారుతి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులర్పించారు.

ఎన్‌హెచ్‌ఎం సిబ్బంది కార్యవర్గం

ఆసిఫాబాద్, జూలై 21: ఎన్‌హెచ్‌ఎం జిల్లా నూతనకార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. జిల్లాఅధ్యక్షుడిగా ఉపేందర్, వర్కింగ్ ప్రసిడెంట్‌లుగా వినోద్, ఎండీ షకీల్, ఉపాధ్యాయులుగా చిరంజీవి, గోపికృష్ణ, చంద్రకళ, ప్రధానకార్యదర్శిగా మధుకర్, సహాయ కార్యదర్శిగా ముస్తాక్, శ్రీదేవ, సాయిలత, కోశాధికారిగా సంగీతను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు దివాకర్, సురేష్, లత, ఉపేందర్, మధుకర్, చిరంజీవి, వినోద్, స్రవంతి పాల్గొన్నారు.

మారుమూల గ్రామాలకు వైద్య సిబ్బంది


అటవీ ప్రాంతంలోని గ్రామాలకు వెళుతున్న వైద్య సిబ్బంది

జైనూర్, జూలై 21: మండలంలోని లోద్దిగూడ గ్రామంలో ఆదివారం జైనూర్ సీహెచ్‌పీ డాక్టర్‌అశోక్ అధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. వైద్యాధికారుల బృందం వాగులు,వంకలు దాటి అడవిమార్గం ద్వారా గ్రామనికి చేరి వైద్య సేవలు అందించారు.వారి సేవలపై గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ అశోక్, ఏఎన్ఎం జ్యోతి, 102 సిబ్బంది పరమేశ్వర్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

తల్లి బాగోగులు చూసుకోని కుమారులు

- శిథిలావస్థలో ఉన్న ఇంటిలో వృద్ధురాలు

-కలెక్టర్‌కు కుమార్తె ఫిర్యాదు


కరీంనగర్ రూరల్, జూలై21: ముసలితనంలో ఆలన పాలన చూడాల్సిన కన్న కొడుకులే పట్టించుకోక పోవడంతో ఆవృద్ధురాలు అనాథగా మారింది. అధికారుల కథనం మేరకు కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలో కోట లచ్చమ్మ (80)కు నలుగురు కుమారులు, ఒక కుమార్తె. అందులో ఒక కుమారుడు మృతి చెందాడు. శిథిలావస్థలో ఉన్న ఇంట్లో ఒంటరిగా ఉంటున్న లచ్చమ్మ శనివారం ప్రమాదవశాత్తు జారిపడగా కుమారులతో పాటు కుమార్తెకు స్థానికులు సమాచారం అందించారు. కుమార్తె మల్లవ్వ మాత్రమే తల్లి వద్దకు రాగా కుమారులు రాలేదు. లచ్చమ్మ పెద్ద కుమారుడు ప్రభుత్వ ఉద్యోగం చేస్తుండగా, రెండో కుమారుడు తన అత్తగారింటి వద్ద ఉంటున్నాడు. మూడో కుమారుడు నగునూర్‌లోనే వ్యవసాయం చేసుకుంటున్నాడు. నాలుగో కుమారుడు మృతి చెందాడు. దీంతో సోదరులు తన తల్లి బాగోగులు చూడలేదంటూ కలెక్టర్ పమెలా సత్పతికి కుమార్తె ఫిర్యాదు చేసింది. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం తహసీల్దార్ నవీన్, ఆర్ఐ వాస్తవిక్, బ్లూకోర్టు పోలీసులు లచ్చమ్మను చికిత్స కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

● బంగారం, నగదు అపహరణ

మల్యాల, జూలై 21: మల్యాల మండల కేంద్రంలో శనివారం అర్ధరాత్రి తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగింది. పుప్పాల దేవయ్య అనే వ్యక్తి శనివారం ఇంటికి తాళం వేసి ఇదే గ్రామంలోని బంధు వుల ఇంటికి వెళ్లాడు. ఆదివారం తన ఫోన్‌లో ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలిస్తుండగా ఇంటి ద్వారం తెరచి ఉం డడం కనిపించింది. దీంతో అతను, బంధువులు వచ్చి పరిశీలించగా గుర్తు తెలియని వ్యక్తులు ద్వారం తాళం, గొల్లెం పగులగొట్టి లోపలి కి వెళ్లి ఇంట్లోని వస్తువులను అస్తవ్యస్తంగా పడేశారు. దీంతో దేవ య్య పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై నరేష్‌కుమార్ సంఘటన స్థలంలో క్లూస్ టీం, డాగ్‌స్క్వాడ్‌తో గాలించారు. బీరువాలోని రూ.43 వేల నగదుతో పాటు తులం బంగారం గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై నరేష్‌కుమార్ తెలిపారు











ముగిసిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు



విజేతలతో అసోసియేషన్ సభ్యులు

బెల్లంపల్లి, జూలై 21: కన్నాల గ్రామంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు శనివారం రాత్రి ముగిశాయి. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆర్డీవో హరికృష్ణ, మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బహుమతులు అందజేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి 742 మంది క్రీడాకారులు, వంద మంది కోచ్‌లు హాజరయ్యారు. వీరికి ఉచిత భోజన వసతి కల్పించారు. ఈ పోటీల్లో 52 మంది బంగారు పతకాలు, 52 మంది వెండి, 52 మంది కాంస్య పతకాలు సాధించినట్లు వెంకటస్వామి తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ చాటిన 26 మంది బాలికలు, 26 మంది బాలురు ఈ నెల 27 నుంచి 31 వరకు జార్ఖండ్‌లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

దండేపల్లి, జూలై 21: మండలంలోని గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో ఆదివారం పౌర్ణమిజాతర సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. గోదావరినదిలో భక్తులు పుణ్య స్నానం ఆచరించి గంగమ్మతల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. కొంత మంది భక్తులు కుటుంబ సమేతంగా సామూహిక వ్రతాలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ తెలిపారు.

ప్రాణహిత తీరంలో కలప పట్టివేత


పట్టుకున్న కలపతో అటవీ అధికారులు

కోటపల్లి, జూలై 21: మండలంలోని జనగామ గ్రామ సరిహద్దులోని ప్రాణహిత నది తీరంలో ఆదివారం టేకు కలపను పట్టుకున్నట్లు రేంజర్ ఆర్. రవి తెలిపారు. మహారాష్ట్ర నుంచి ప్రాణహిత నదిలో అక్రమంగా టేకు కలప ఇటు వైపు వచ్చిందనే సమాచారం మేరకు సోదాలు చేపట్టామన్నారు. కాగా నది తీరంలోనే టేకు దుంగలు లభ్యమయ్యాయని, మొత్తంగా రూ. 3.70 లక్షల విలువైన 20 టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కాగా స్మగ్లర్లు ఎవరనే దానిపై విచారణ చేపడుతున్నామన్నారు. స్వాధీనం చేసుకున్న కలపను కోటపల్లి రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీట్ అధికారులు రవీందర్, లక్ష్మణ్, నదీమొద్దీన్, సత్యనారాయణ, నరేష్, బేస్‌క్యాంపు సిబ్బంది శ్రీనివాస్, సంపత్, అశోక్, చిరంజీవి, సాగర్, నవాజ్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

- భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్

నస్పూర్, జూలై 21 : కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. స్థానిక నర్సయ్య భవన్‌లో ఆదివారం మండల కౌన్సిల్ సమావేశం మండల సహాయ కార్యదర్శి లింగం రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్‌తో కలిసి పాల్గొన్న లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు మాసాలు గడుస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయడంలో అలసత్వం వహిస్తుందన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. నస్పూర్ మండల కౌన్సిల్ సమావేశం వచ్చే 4న నర్సయ్య భవనంలో జరుగుతుందన్నారు. అన్ని శాఖల సమావేశం ఏర్పాటు చేసుకుని నూతన శాఖల పునరుద్ధరణ నిర్వహించుకుని స్థానిక సమస్యలపై పోరాటానికి సన్నద్ధం చేస్తామన్నారు. వచ్చే నెల 10న సీపీఐ జిల్లా మహాసభలు మంచిర్యాల పార్టీ కార్యాలయంలో జరుగుతాయన్నారు. మహాసభలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. మహాసభల్లో పార్టీ భవిష్యత్ కార్యక్రమాలు చేపట్టే విషయంపై చర్చ జరుగుందని చెప్పారు. పార్టీ ముందుకు సాగే విషయాలపై చర్చించనున్నామని తెలిపారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి కార్యదర్శి జోగుల మల్లయ్య, నాయకులు మేకల దాసు, కారుకూరి నగేష్, రేగుంట చంద్రశేఖర్, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన కార్మికుడి మృతి


రమేశ్(ఫైల్)

జైపూర్, జూలై 21 : మండలంలోని ఇందారం ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద శనివారం రాత్రి బైక్ అదుపు తప్పిన ఘటనలో గాయాలపాలైన కార్మికుడు ఆదవారం చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్‌ఐ శ్రీధర్ తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి జిల్లా అందుగులపల్లి గ్రామానికిచెందిన యాదగిరి రమేశ్(35) ఇందారం ఓపెన్ కాస్టు గనిలో సర్వే మజ్దూర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం రాత్రి విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న క్రమంలో చెక్‌పోస్టు సమీపంలో బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రమేశ్ తలకు తీవ్ర గాయం కావడంతో స్థానికులు రామ కృష్ణపూర్‌లోని సింగరేణి ఏరియా ఆసుపత్రికి, అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్‌ఐ తెలిపారు.

'అధికారులపై చర్యలు తీసుకోవాలి'

కోటపల్లి, జూలై 21: అన్నారం గ్రామపంచాయతీకి సంబంధించిన నిధులు, ఖర్చులు తదితర సమగ్ర వివరాలను సమాచారహక్కు చట్టం ప్రకారం అడిగినా ఇవ్వని కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఈ గ్రామానికి చెందిన తోడే రాజేశ్వర్‌రెడ్డి అనే వ్యక్తి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. గ్రామపంచాయతీ నిధులకు సంబంధించి అక్రమాలు ఉన్నాయని, నిధుల దుర్వినియోగం జరిగిందని, సమాచారం కోసం కార్యదర్శిగా ఆర్టీఐ ద్వారా దరఖాస్తు చేసుకున్నా ఇంత వరకు సమాచారం ఇవ్వలేదన్నారు. మరో వైపు పంచాయతీకి సంబంధించిన రూ. 1.20 లక్షలను సదరు కార్యదర్శి పంచాయతీ ఖాతాల్లో జమ చేయకుండా తన సొంతానికి వాడుకున్నాడని, తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆపదలో ఉన్న వారికి ప్రభుత్వం అండ


సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు

ఏసీసీ, జూలై 21: కాంగ్రెస్ ప్రభుత్వం ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తుం దని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేటు హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 316 మంది లబ్ధిదారులకు రూ. 85 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, నిరుద్యోగులు, మహిళలు, కార్మికులు , ఉద్యోగులు తదితర అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎన్ని కష్టాలు ఎదరైనా తూచ తప్పకుండా అమలు చేస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, చిట్ల సత్యనారాయణ, తూముల నరేష్, సంజీవ్, బానేష్, రజిత, హేమలత, మంచిర్యాల, లక్షెట్టిపేట, దండేపల్లి, నస్పూ ర్‌కు చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు


సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న జీఎం దంపతులు

ఏసీసీ, జూలై 21: జిల్లా కేంద్రంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భగవద్గీత అధ్యయన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో డాక్టర్ కృష్ణరెడ్డి, ప్రభులింగం , సుగుణాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో గురువులను పూజించారు. మండలి సభ్యులు కృష్ణ, సునీల్, సత్యనారాయణ, అడ్వకేట్ నటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పాత మంచిర్యాలలోని సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు. అలాగే గురుపౌర్ణమి సందర్భంగా మంచిర్యాల జిల్లా సాహితి సంరక్షణ సమితి ఆధ్వర్యంలో కవి సమ్మేళనంను జిల్లా కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో కవులు బెల్లాల సుగుణాకర్, ఉత్తూరి శ్రీలక్ష్మీ, భూపతి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి: గురు పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ దత్తసాయి గురు పీఠం సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో దండేపల్లి మండలం గూడెం శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో ఆదివారం అంగరంగ వైభవంగా గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సదుర్గ సాయినాథ్, దత్తత్రేయ స్వామికి రకరకాల పూలతో అలంకరణ చేపట్టి ప్రత్యేక పూజలను వైభోపేతంగా జరిపించారు. ఆలయ వ్యవస్థాపకులు,గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమచార్యులు ఆలయ అర్చకుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, సాయినాథుడికి పుష్పాభిషేకం చేశారు.

మందమర్రిటౌన్: పట్టణంలోని పలు ఆలయాల్లో గురుపౌర్ణమి వేడు కలు ఘనంగా జరిగాయి. సాయిబాబా ఆలయంలో జీఎం మనోహర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబీకుల పేరిట అర్చనలు చేయించారు. పలువురు పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయుల పాదాలకు వందనం చేశారు. సాయిబాబా ఆలయంలో మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్‌ఐ రాజశేఖర్‌లు హాజరై పూజలు చేశారు.

మందమర్రిరూరల్:: స్థానిక షిర్డీసాయిబాబ ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఏరియా జీఎం మనోహర్, సీఐ శశిదర్‌రెడ్డి, ఎస్‌ఐ రాజశేఖర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: పట్టణంలోని సూపర్ బజార్ షిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారం పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం లక్ష్మీ గణపతి హోమం, షిరిడి సాయి హారతి పూజ కార్యక్రమాలను ఆలయ అర్చకులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

చెన్నూరు: చెన్నూరులోని అభయ వీరాంజనేయ దేవాలయంలో గణపతి పూజ, పుణ్యహవచనం, వీరబ్రహ్మేంద్రస్వామిల గురుపూజ నిర్వహించారు. జ్ఞానమార్గ దీక్షా పీఠం ఏలేశ్వరం రమేష్ చార్యులును ఆయన శిష్యులు సన్మానించారు.

జన్నారం: మండలంలోని రేండ్లగూడలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని సాయిబాబ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

కాసిపేట: సోగగూడెంలోని సేవాలాల్ మహారాజ్ సమితి ఆధ్వర్యంలో సంత్ తపస్వి రామారావు మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమగూడెంలోని సేవాలాల్ ఆలయంలో బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించి పూజలు చేశారు. సేవాలాల్ సమితి నాయకుడు, మాజీ సర్పంచు సాపాట్ శంకర్ ఆలయం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో అజ్మీర శ్రీనివాస్, సబావత్ చందు, రాయమల్లు, భుక్య మొగిలి, సక్రియానాయక్ పాల్గొన్నారు.

బుద్ధుడి బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

వాంకిడి, జూలై 21: బుద్ధుడి బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు మహాకోలర్ అశోక్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రలోని జైత్వాన్ బుద్ధవిహార్‌లో వర్షవాస్‌గ్రంథపఠన నూతన భవనాన్ని, ధమ్మచక్ర ప్రబోధన్ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలకేంద్రంలో 1992నుంచి గౌతమబుద్ధుడి, అంబేద్కర్ జీవిత చరిత్రపై గ్రంథపఠన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా సంఘం మండలాధ్యక్షుడు జయరాం, దుర్గం సునీల్, రోషన్, విలాస్, విఠల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మహగాంలో ఘనంగా గురు పౌర్ణిమ

సిర్పూర్(యు), జూలై 21: మండలంలోని మహగాంలో శ్రీగురుదేవ్‌సేవా ఆశ్రమంలో ఆదివారం గురుపౌర్ణిమిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గురుదేవ్ ఆశ్రమం పీఠాధిపతి మెస్రం కైలాస్ మహారాజ్ అధ్వర్యంలో సంత్ సురోజీ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సురోజీ మహారాజ్ శిష్యులు గురుపౌర్ణిమ పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మెస్రం కైలాస్ మహారాజ్ మాట్లాడుతూ సురోజీ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకుని అధ్యాత్మిక మార్గాన్ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీసర్పంచులు ఆత్రం రాజేశ్వర్, ఆత్రం పద్మాబాయి, మెస్రం భూపతి, తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ పట్టణంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. స్థానిక పతంజలి యోగ్‌పీఠ శిబిరంలో గురువులను ఘనంగా సన్మానించారు. సర్‌సిల్క్ పార్కులైన్ దుర్గామాతమండలి వద్ద యోగాగురువు ఎంరాయ్ ఆధ్వ ర్యంలో హోమం నిర్వహించారు. పట్టణంలో కూడా పలుచోట్ల గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కౌటాల: మండలంలోని తుమ్మిడిహెట్టి, గుండాయిపేట గ్రామాల్లోని ఆలయాల్లో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉరి వేసుకుని ఒకరి ఆత్మహత్య


సుజయ్ బిశ్వాస్(ఫైల్)

చింతలమానేపల్లి, జూలై 21: మండలంలోని రవీంద్రనగర్-2గ్రామానికి చెందిన సుజయ్ బిశ్వాస్ (28) శనివారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఏఎస్సై యాదవ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... సుజయ్ బిశ్వాస్ నాలుగు నెలలక్రితం ఒక అమ్మాయిని వివాహమాడి పాల్వాయి నగర్‌లో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. శనివారం రాత్రి అదే ఇంట్లో ఉరి వేసుకుని అపస్మారక స్థితిలోకి వెళ్లగా విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం సిర్పూర్(టి) సివిల్ ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి మామ కృష్ణ హీరా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్సై తెలిపారు.

బొక్కివాగులో దూకి ఒకరి..


సంతోష్(ఫైల్)

దహెగాం, జూలై 21: మండలంలోని ఇట్యాల గ్రామానికి చెందిన కొట్రంగి సంతోష్(35) బొక్కివాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సైరాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సంతోష్ ఇంట్లో గొడవపడి ఇట్యాల సమీపంలోని బొక్కివాగులో శనివారం రాత్రి 9గంటల ప్రాంతంలో దూకినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించిన గ్రామస్తుడు గణపతి కుటుంబసభ్యులకు సమాచారం అందించాడు. పోలీసులు గజఈతగాళ్ల సహాయంతో గాలించగా ఆదివారం మధ్యాహ్నం బొక్కివాగులో మృతదేహం లభ్యమైంది. ఈ మేరకు ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని శవపంచనామా నిర్వహించారు. మృతుడి భార్య భూదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

గంజాయి పట్టివేత

జైనూర్, జూలై 21: మండల కేంద్రంలో ఆదివారం పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వస్తుండగా అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టుకున్నట్లు జైనూర్ ఎస్సై సందీప్‌కుమార్ తెలిపారు. కెరమెరి మండలం ధనోర గ్రామానికి చెందిన ఎండీ గులాబ్ వద్ద 15కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎండీ గులాబ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

సమస్యలను పరిష్కరించాలి


ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

ఆసిఫాబాద్, జూలై 21: సమస్యలు పరిష్కరించాలని ఆదివారం ఎమ్మెల్యే కోవ లక్ష్మికి మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పదివేల వేతనం ఇవ్వాలని, అసెంబ్లీ సమావేశాల్లో సమస్యలను ప్రస్తావించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాజేందర్, మాయ, రంభ, బాగుబాయి, గౌరుబాయి, నిర్మల, శాంతాబాయి, లక్ష్మితదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ రూరల్: అసెంబ్లీ సమావేశాల్లో విద్యాశాఖ సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలపై ప్రస్తావించాలని కోరుతూ ఆదివారం ఆ సంఘం నాయకులు ఎమ్మెల్యే కోవ లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్, నగేష్, తిరుపతి, రాము, సుభాష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామారావ్ మహారాజ్ జయంతి


రామరావుమహారాజ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సేవాలాల్ సేనా సభ్యులు

కెరమెరి, జూలై 21: మండల కేంద్రంలో లంబాడాల ఆరాధ్యదైవం రామారావు మహారాజ్ జయంతిని ఆదివారం లంబాడాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రూప్‌లాల్‌నాయక్ మాట్లాడుతూ సంత్ రామారావు మహారాజ్ బంజారాలను వ్యసనాల నుంచి విముక్తి చేశారన్నారు. లంబాడ సమాజం చైతన్యం కొరకు, మూఢనమ్మకాల నిర్మూలనకు అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. కార్యక్రమంలో సేవాలాల్ ఉత్సవ కమిటీసభ్యులు శంకర్‌నాయక్, ఉత్తంనాయక్, లాలునాయక్, వెంకట్‌నాయక్, సుదర్శన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

'నూతన భవనం నిర్మించాలి'

ఆసిఫాబాద్, జూలై 21: జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహానికి నూతనభవనం నిర్మించాలని కేవీపీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలపై చేపడుతున్న అధ్యయన యాత్రలో భాగంగా ఆదివారం జిల్లాకేంద్రంలోని సాంఘిక సంక్షేమ వసతిగృహాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు గదుల్లో పాఠశాల, రెండు గదుల్లో కళాశాల హాస్టల్‌లు కొనసాగడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో దినకర్, నగేష్, ఎం నాగేష్ పాల్గొన్నారు.

పూలాజీబాబా ఉపదేశంతో చైతన్యం


● సిద్ధేశ్వర్ సంస్థాన్ అధ్యక్షుడు ఇంగ్లే కేశవ్‌రావ్


వేడుకలకు హాజరైన భక్తులు

జైనూర్, జూలై 21: పూలాజీబాబా ఉపదేశంతో భక్తుల్లో క్రమంగా చైతన్యం వస్తోందని సిద్ధేశ్వర్ సంస్థాన్ అధ్యక్షుడు ఇంగ్లే కేశ్వరావ్ అన్నారు. మండలంలోని పట్నాపూర్ పూలాజీబాబా పుణ్యక్షేత్రంలో గురుపౌర్ణమి వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, అస్సాం, ఛత్తీస్‌ఘడ్, తదితరప్రాంతాల నుంచివేలాదిగా భక్తులు తరలివచ్చారు. శనివారం సాయంత్రం భక్తులు సమాదిమందిరంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం పల్లకి శోభాయాత్ర నిర్వ నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థాన్ అధ్యక్షుడు ఇంగ్లేకేశవ్‌రావ్ మాట్లాడుతు సర్వమతధర్మం సమానమని, చిన్నా, పెద్ద, పేద, ధనిక వంటి తేడాలు ఏమీ లేవని ఈశ్వరుని దృష్టిలో అందరూ సమానమని అన్నారు. సంస్థాన్ గౌరవ అధ్యక్షుడు వామన్‌రావ్ ఇంగ్లే ఆసిఫాబాద్ అసెంబ్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ అజ్మీర శ్యాంనాయక్, ఆంద్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు కుడె కైలాస్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంస్థాన్ ప్రధాన కార్యదర్శి దుర్రె సుభాష్, ముగాగాడె దాదరావ్, తదితరులు పాల్గొన్నారు.

జలపాతాల.. పరవళ్లు..

పెంచికలపేట/ఆసిఫాబాద్‌రూరల్, జూలై 21: చుట్టూ పచ్చని చెట్లు... కొండకోనల మధ్య నుంచి పరవళ్లు తొక్కుతూ హోరెత్తే నీటి హొయలు, ప్రకృతిఒడిలో పాలధారలా జాలువారే ఈ జలపాతాలు జిల్లా సొంతం. మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు పెంచికలపేటలోని కొండెంగలొద్ది జలపాతం, దొద్దులాయి, ఆసిఫాబాద్ మండలం బల్హాన్‌పూర్ గ్రామ పంచాయతీలో ఉన్న సమతులగుండం జలపాతాలు హోయలొలికిస్తున్నాయి. కొండెంగలొద్ది జలపాతం సుమారు 80మీటర్ల ఎత్తునుంచి జాలువారుతూ ప్రకృతి ప్రేమికులను ఆహ్వానిస్తోంది. కొండెంగలొద్ది జలపాతం మండల కేంద్రానికి సుమారు 12కిలోమీటర్ల దూరంలో ఉండగా దొద్దులాయి జలపాతం 14కిలోమీటర్ల దూరంలో ఉంది.


ఆసిఫాబాద్‌లో జాలువారుతున్న సమతులగుండం జలపాతం


పెంచికలపేటలో జాలువారుతున్న దొద్దులాయి జలపాతం


పెంచికలపేటలో జాలువారుతున్న కొండెంగలొద్ది జలపాతం





అక్కెపల్లిలో లో లెవెల్ కాజ్‌వేపై నుంచి ప్రవహిస్తున్న వరద నీరు



కోటపల్లిలో మత్తడి పడుతున్న తుంతుంగ ప్రాజెక్టు

భారీ వర్షం

అల్పపీడనం ప్రభావంతో నాలుగు రోజులుగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని గోదావరి, ప్రాణహిత నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాణహిత నది ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో బ్యాక్ వాటర్ కారణంగా వేమనపల్లి మండలంలోని ముల్కలపేట, గొర్లపల్లి, రాచర్ల గ్రామాల్లో పత్తిపంట నీట మునిగింది.

- నాలుగో రోజూ జిల్లా వ్యాప్తంగా వాన
- ఉప్పొంగిన గోదావరి, ప్రాణహిత నదులు
- పంట చేలలోకి ప్రాణహిత బ్యాక్ వాటర్
- ఎల్లంపల్లికి కొనసాగుతున్న వరద
- ఓపెన్‌కాస్టుల్లో ముందుకు సాగని ఉత్పత్తి

మంచిర్యాల, జూలై 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు హాజీపూర్ మండం గుడిపేట సమీపం లోని ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీ వరద చేరుతోంది. ఖానాపూర్ నియోజక వర్గంలోని కడెం నారాయణ ప్రాజెక్టు మూడు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదలడం, ఎడతెరపిలేని వర్షాల కారణంగా 42,314 క్యూసెక్కుల నీరు ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టం 148 మీటర్లకు గాను ప్రస్తుతం 142 మీటర్ల ఎత్తుకు నీళ్లు చేరుకు న్నాయి. ప్రాజెక్టు సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా ప్రస్తుతం 7.877 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. ప్రాజెక్టు నుంచి హైద్రాబాద్‌లోని మెట్రోపాలిటన్ వాటర్ స్కీం కోసం 331 క్యూసెక్కుల నీటిని వదిలిపెడుతున్నారు.

జన్నారం: వర్షాలకు మండలంలోని మొర్రిగూడ, జన్నారం, మహ్మదాబాద్ వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. అటవీ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు అడవి గుండా ప్రవహించే ఈ వాగుల్లో నీటి మట్టం పెరిగింది. ఓ పక్క ఏకధాటిగా వర్షం పడుతుండడంతో జన జీవనం స్తంభించిపోయింది. కడెం ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తివేయడంతో గోదావరి నదిలో నీటి మట్టం పెరిగింది. కలమడుగు వద్ద గోదావరి ఉప్పొంగి ప్రవహిస్తుంది. గోదావరి పరివాహక గ్రామాలైన కలమడుగు, ధర్మారం, చింతగూడెం,బాదంపల్లి, తిమ్మాపూర్, తపాలపూర్, రాంపూర్ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువుల కాపరులు గోదావరి సమీపంలోకి వెళ్లకూడదని ,మత్స్య కారులు చేపల వేటకు వెళ్లవద్దని తహసీల్దార్ రాజ మనోహర్‌రెడ్డి, ఏఈ లచ్చన్న సూచించారు. . మండలంలోని చెక్కపల్లికుంట ప్రాంతంలో నాలు గు విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో అప్రమత్తమైన విద్యుత్ అధికారులు మరమ్మత్తులు చేపట్టారు.

చెన్నూరు: మండలంలోని లోతట్టు ప్రాంతాలు జలమ యం అయ్యాయి. అక్కెపల్లి లోలెవెల్ కాజ్‌వేపై నీరు ఉ ప్పొంగి ప్రవహిస్తుండడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఏకధా టిగా కురుస్తున్న వర్షానికి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. బుద్దారం, సంకారం, కన్నెపల్లి, కత్తెరసాల, బతుకమ్మ వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.

మందమర్రిటౌన్: పట్టణంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయంగామ మారాయి. 1,2వ జోన్‌లు, రామన్ కాలనీ, రాజన్నల వాడల్లో నీరు నిలిచిపోయింది. రైల్వేస్టేషన్ సమీపంలోని చెరువు పూర్తిగా నిండిపోయింది. ఇందుగార్డెన్ వద్ద కాలనీలో వరద నీరు ప్రవహించింది. భాగ్యనగర్ కాలనీలో నీరు చేరింది.

మందమర్రిరూరల్: మండలంలోఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. వాగులు, చెరువులు పొంగి ప్రవహిస్తున్నాయి. జన జీవనం స్తంభించిపోయింది.

కోటపల్లి: నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కోటపల్లి మండలంలోని వాగులు, వంకలు, ఒర్రెలు పొంగి పొర్లుతున్నాయి. వరద భీభత్సంతో ఏదులబంధం వద్ద తుంతుంగ ప్రాజెక్టులోకి వరద నీరు చేరి నిండుకుండలా మారగా మత్తడిపై నుంచి బయటకు నీటి ప్రవాహం పెరిగింది. నక్కలపల్లి దారిలోని మత్తడి వాగు, లోత్రొర్రెలు పొంగి పొర్లాయి. లింగన్నపేట, ఏదులబంధం గ్రామాల మధ్య కోతకు గురైన రోడ్డుకు మరమ్మత్తులు చేపించడంతో ఈమార్గంలో రాకపోకలు కొనసాగాయి. భారీగా వరద నీటితో పాటు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు మండలానికి ఆనుకుని ఉన్న గోదావరి , ప్రాణహిత నదులు పొంగి పొర్లుతున్నాయి.

నస్పూర్: రెండు రోజుల నుంచి నస్పూర్‌లో ఆదివారం ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ఒర్రెలు వరదతో, డ్రైనేజీలు వరద నీటి నిండిపోయి ప్రవహిస్తున్నాయి. వరద ప్రభావం కారణంగా లోతట్టు ప్రాంతాలోకి నీరు వచ్చి చేరింది. నస్పూర్ మండలంలో 53.00 మిల్లీ మీటర్ల వర్షాపాతం నమోదైంది. వాన వలన జన జీవనం స్తంభించి పోయింది. రోజు వారి కూలీలు, చిరు వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు.

కాసిపేట: మండలంలో మూడు రోజులుగా ఎడతెరిపి లే కుండా కురుస్తున్న వర్షాలకు చెరువులు, ప్రాజెక్టుల్లోకి భారీగా నీరు చేరింది. దీంతో చెరువులు మత్తడి దూకి ప్రవహి స్తున్నాయి. దుబ్బగూడెంలో దుర్గం దుర్గమ్మ ఇంటి గోడలు కూలిపోయాయి. గురువాపూర్ రహదారి కోతకు గురై ప్ర మాదకరంగా మారింది. దీంతో ప్రయాణికులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు.

నెన్నెల: మండలంలో కుండపోతగా వర్షం కురుస్తుండ దంతో జనజీవనం స్థబించింది. వాగులు పొంగి పొర్లుతున్నాయి. ఎర్రవాగు ఉప్పొంగడంతో పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

వేమనపల్లి: వర్షాలకు మండలంలోని ముల్కలపేట నుంచి రాచర్లకు వెళ్లే రోడ్డు మార్గంలో ఉన్న హైలెవెల్ వంతెన అప్రోచ్ రోడ్డు కోతకు గురై కృంగిపోయింది. దీంతో ఆదివారం సాయంత్రం నీల్వాయి ఎస్‌ఐ శ్యామ్ పటేల్ ఆధ్వర్యంలో పోలీసులు అక్కడకు చేరుకుని కృంగిన అప్రోచ్ రోడ్డుకు అడ్డంగా బారికేడ్లు పెట్టి రాకపోకలను నిలిపివే శారు. ప్రాణహిత నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో సమీప గ్రామాల శివార్లలో ఉన్న పత్తి చేలల్లోకి వరదనీరు చేరింది.

భీమారం: వర్షాలకు భీమారంలోని చెరువు మత్తడి దూకి ప్రవహిస్తుంది. గొల్ల వాగు ప్రాజెక్టు, ఖాజీపల్లిలోని పెద్ద వాగు ప్రాజెక్టుల నుంచి చేపలు ఎదురెక్కడంతో ముదిరాజ్‌లు, బంజారాలు పట్టుకున్నారు.

• ఓసీపీల్లో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం..

వర్షాల కారణంగా జిల్లాలోని శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి సింగరేణి డివిజన్‌లలోని ఓపెన్ కాస్టు గనుల్లో బొగ్గు తవ్వకాలు, ఓబీ మట్టి తొలగింపు పనులు నిలిచిపో యాయి. క్వారీల్లో నీరు నిలిచిపోవడంతో పనులు జరగడం లేదు. భారీ వాహనాలు బురదలో కూరుకుపోయే అవకా శం ఉండడంతో ఒడ్డుపై నిలిపి ఉంచారు. మూడు ఏరియా ల్లోని ఇందారం, రామకృష్ణాపూర్, మందమర్రి, గోలేటి, కైరిగూడ ఓసీపీల్లో దాదాపు రూ. 26 కోట్ల విలువైన బొగ్గు ఉత్పత్తితోపాటు, రూ. 8 కోట్ల విలువైన ఓబీ మట్టి వెలికి తీత పనులకు తీవ్ర ఆటంకం కలుగుతోంది.

• గడిచిన 24గంటల వ్యవధిలో..

గడిచిన 24 గంటల వ్యవధిలో జిల్లాలో సగటున 12.85 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జైపూర్ మండలం కుం దారంలో 32.0, చెన్నూరు మండలంలో 17.0, భీమిని మండలంలో 16.5, వేమనపల్లి మండలం నీల్వాయిలో 16.3, కన్నెపల్లి మండలంలో 15.8 మిల్లీమీటర్లు కురిసంది. భీమారం మండలంలో 13.5, బెల్లంపల్లి మండలంలో 13.3, కోటపల్లి మండలం దేవులవాడలో 13, కాసిపేట మండలం కొండాపూర్‌లో 13.0 మిల్లీమీటర్ల వర్షం పడింది. మం దమర్రి మండలం అందుగుల పేటలో 12.8, నెన్నెల మండలంలో 12.3, హాజీపూర్ మండలంలో 11.0, తాండూరు మండలంలో 10.3, లక్సెట్టిపేట మండలం శాంతాపూర్‌లో 9.8 జన్నారంలో 9.3, దండేపల్లి మండలం లింగాపూర్‌లో 8.5, మంచిర్యాల జిల్లా కేంద్రంలో 6.0 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.



వేమనపల్లి మండలం ముల్కలపేట నుంచి రాచర్లకు వెళ్లే రోడ్డు మార్గాన్ని మూసివేసిన పోలీసులు



జన్నారం మండలం కలమడుగు వద్ద ఉప్పొంగి ప్రవహిస్తున్న గోదావరి నది



కాసిపేటలో మత్తడి పడుతున్న పెద్దాపూర్ చెరువు

గౌతమేశ్వర ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

మంచిర్యాల అర్బన్, జూలై 21: పట్టణంలోని గోదావరి నది తీరాన ఉన్న శ్రీగౌతమేశ్వర ఆలయంలో రమా సహిత సత్యనారాయణ స్వామి సన్నిదిలో ఆదివారం మంచిర్యాల వాసవి క్లబ్, వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాస పౌర్ణమిని పురస్కరించుకొని 21 జంటలతో సామూహిక సత్యనారాయణ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. సామూహిక సత్యనారా యణ వ్రతాల నిర్వాహణలో భాగంగా దాత రేణిగుంట్ల స్వప్న-ప్రశాంత్ దంపతుల సహకారంతో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ అడ్మినిస్ట్రేటివ్ ఉపాధ్యక్షుడు ముక్త శ్రీనివాస్, క్యాబినేట్ ట్రెజరర్ కేశెట్టి వంశీకృష్ణ, ప్రోగ్రాం చైర్మన్ పడగంటి శ్రీనివాస్, ఆలయ పౌండర్ సభ్యురాలు జి.శ్రీదేవి గౌడ్, నకిరెకొమ్ముల రాజేంద్రప్రసాద్, వాసవీ అధ్యక్షుడు తోట ప్రవీణ్, కార్యదర్శి నల్మాస్ వెంకటేష్, జోన్ చైర్మన్ నల్మాసు ప్రవీణ్, నాయకులు పుల్లూరు బాల మోహన్, కొంకుముట్టి వెంకటే శ్వర్లు, అప్పాల శ్రీధర్, చిలువేరు మహేష్ పాల్గొన్నారు.

మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు

ఏసీసీ, జూలై 21: జిల్లా కేంద్రంలో ఆలిండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు సురేఖతో కలిసి ఎమ్మెల్యే కొక్కిరా ప్రేమ్‌సాగర్‌రావు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య, చిట్ల సత్యనారాయణ, తూముల నరేష్‌పూదరి తిరుపతి, పెంట రజిత, హేమలత తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు: ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను చెన్నూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.. కార్యక్రమంలో చీర్ల సుధాకర్‌రెడ్డి, అంకాగౌడ్, ఖలీల్, శ్రీధర్, నాగరాజు, మహేష్, సుల్తాన్, కమలాకర్, తిరుపతి, సంతోష్, వెంక టేష్, సత్యనారాయణ, కిరణ్, సంతోష్, కృష్ణ పాల్గొన్నారు.

దళిత సంఘాల ఐక్యవేదిక సమావేశం

బెల్లంపల్లి, జూలై 21: పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాలులో ఆదివారం తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక సర్వసభ్య సమావేశాన్ని అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులందరి సూచనల మేరకు పాత కమిటీని రద్దు చేసి అడహక్ కమిటీని వేశారు. ఈ సందర్భంగా అడహక్ కమిటీ సభ్యులుగా శ్రీధర్, శ్రీహరి, రాజేష్, గోపాల్, ఐలయ్య, గోపాల్‌ను నియమించారు. సంఘం బలోపేతానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాజనర్సు, చిన్నరాజం, యాదగిరి, మోహన్‌రావు, హరికృష్ణ, ప్రసాద్, రమేశ్, ప్రతాప్, రాజ్‌కుమార్, మధు, శ్రీనివాస్, సమ్మయ్య, రాజలింగు, కొమురయ్య, నారాయణ, రవికుమార్, గోపి, రాజం, రమేశ్, కుమార్, శంకర్, శివాజీ, రవి పాల్గొన్నారు.



మొక్కులు చెల్లించుకుంటున్న ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు దంపతులు



కొలువుదీరిన దుర్గామాత

ఘనంగా క్వారీ జాతర

హాజీపూర్, జూలై 21: హాజీపూర్ మండలం గడ్‌పూర్ గ్రామంలోని అటవీ ప్రాంతంలో ఆదివారం క్వారీ దుర్గాదేవి జాతర ఘనంగా నిర్వహించారు.



దుర్గాదేవి దర్శనం కోసం క్యూలో ఉన్న భక్తులు

ఉదయం దుర్గాదేవిని అలంకరించి వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచే దుర్గాదేవిని దర్శించు కునేందుకు బారులు తీరారు. భక్తుల కోసం ఎంసీసీ యాజమాన్యం, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లను ఘనంగా చేశారు. ప్రజలు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా క్యూలో నిల్చుని దుర్గాదేవిని దర్శించుకున్నారు. మహిళలు బోనాలతో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఆవరణలో ఉన్న పోచమ్మ తల్లి, నాగదేవత ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పలువురు వాహనాలకు పూజలు చేయించారు. మంచిర్యాల జిల్లాతో పాటు చుట్టు పక్కల జిల్లాలతో పాటు మహారాష్ట్ర నుంచి వచ్చి దుర్గాదేవిని దర్శించుకున్నారు. భక్తులు జాతర ప్రాంతంలో వంటలు చేసుకుని సామూహిక భోజనాలు చేశారు. మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఆధ్వర్యంలో ఏసీపీ ప్రకాష్, సీఐలు అశోక్, నరేష్‌కుమార్, ఎస్‌ఐలు సురేష్, నరేష్ బందోబస్తు నిర్వహించారు. కాగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు-సురేఖ దంపతులు దుర్గాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య, నాయకులు తూముల నరేష్, ఒడ్డె రాజమౌళి, పెంట రజిత తదితరులు దర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు దంపతులు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

నస్పూర్‌కాలనీలో పోచమ్మ బోనాలు

నస్పూర్, జూలై 21: నస్పూర్ కాలనీలోని శ్రీ పోచమ్మ దేవాలయ ఆషాఢ బోనాల జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రెస్ క్లబ్ అవరణ నుంచి కాలనీలోని పురవీధుల గుండా బోనాల ఊరేగింపు డప్పు చప్పుళ్ళ మధ్య శివ సత్తుల పూనకాలు విన్యాసాలు, నెత్తిన బోనాలు, భక్తుల కోల హాలంతో ఆలయం వరకు సాగింది. కార్యక్రమంలో 23వ వార్డు కౌన్సిలర్ అగల్ డ్యూటీ రాజు, మాజీ ఎంపీటీసీ పెంచాల వేణు, ఆలయ కమిటీ అధ్యక్షుడు వేముల సంతోష్, సాధన ఎడ్యూకేషన్ అకాడమీ చైర్మన్ పెంచాల శ్రీధర్, గణపతి ఆలయ కమిటీ అధ్యక్షుడు రఘుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో తరలివెళ్తున్న కాలనీవాసులు

మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ల బదిలీ

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 21: మండల పరిషత్ కార్యాలయాల సీనియర్ అసిస్టెంట్లను బదిలీ చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. భీమిని మండల పరిషత్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ గిరిధర్‌రావు బెల్లంపల్లికి బదిలీ అయ్యారు. చెన్నూరు సీనియర్ అసిస్టెంట్ మధులత బెల్లంపల్లికి, మంచిర్యాల సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ మందమర్రికి, కాసిపేట సీనియర్ అసిస్టెంట్ రవిబాబు మంచిర్యాలకు, జన్నారం సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్‌రావు, మంచిర్యాలకు, బెల్లంపల్లి సీనియర్ అసిస్టెంట్ కొండయ్య, హాజీపూర్‌కు, జైపూర్ సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్ చెన్నూరుకు , వేమనపల్లి సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ కాసిపేట, మంచిర్యాల సీనియర్ అసిస్టెంట్ మనోహర్‌బాబు జన్నారంకు, మందమర్రి మండల పరిషత్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ రవీందర్, భీమిని మండల పరిషత్ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

- సూపరింటెండెంట్లు..

కాసిపేట మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్ విజయ్‌కుమార్ మంచిర్యాలకు, మందమర్రి సూపరింటెండెంట్ బాలకృష్ణరావు హాజీపూర్‌కు, దండేపల్లి సూపరిం టెండెంట్ జాడి శ్రీనివాస్ మంచిర్యాలకు, లక్సెట్టిపేట సూపరింటెండెంట్ సత్యనారాయణ దండేపల్లికి, మంచిర్యాల సూపరింటెండెంట్ వేణుగోపాల్‌రావు మందమర్రికి, జైపూర్ సూప రింటెండెంట్ సంజీవస్వామి లక్సెట్టిపేటకు, కోటపల్లి సూపరింటెండెంట్ లక్ష్మయ్య కాసిపేటకు, తాండూర్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ బెల్లంపల్లికి, హాజీపూర్ సూపరింటెండెంట్ భాగ్యలక్ష్మీ జైపూర్‌కు బదిలీ అయ్యారు.

ఉన్నత విద్యకు కృషి అభినందనీయం



లింగయ్య చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నల్లాల ఓదెలు

మందమర్రిటౌన్, జూలై 21: ఉన్నత విద్యాభివృద్ధికి దివంగత అసోసి యేట్ ప్రొఫెసర్ గజ్జల లింగయ్య చేసిన కృషి అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే , కాంగ్రెస్ నాయకుడు నల్లాల ఓదెలు అన్నారు. పట్టణంలోని సీఈఆర్ క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన లింగయ్య సంతాప సభలో ఓదెలు పాల్గొని లింగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లింగయ్య కష్టపడి చదివి ప్రొఫెసర్ స్థాయికి ఎదిగారని కొనియాడారు. లింగయ్యను యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్‌ఐ రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్, లింగయ్య బావ రాజలింగు, లెక్చరర్ ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు సొత్కు సుదర్శన్, గుడ్ల రమేశ్, పోలు శ్రీనివాస్, పోశం, వెంకట్రావు, వాసాల శంకర్, చిలుముల శ్రీనివాస్ , రాంవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. కాగా మందమర్రి ప్రెస్ క్లబ్ సభ్యులు లింగయ్య చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.